క్లుప్తంగా

పాస్టర్స్ ఫెలోషిప్ మండల కమిటీ



నర్సంపేట: పాస్టర్స్ ఫెలోషిప్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆర్.కొమురయ్య, అధ్యక్షుడిగా బోడ రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ లూకా లక్ష్మీనారాయణ, జాన్‌పాల్, జనరల్ సెక్రటరీగా సాలోమోన్, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్, ట్రెజరర్ పాస్టర్ కుమార్, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్, ఎం.సంతోష్, ప్రేయర్ కమిటీని ఎన్నుకున్నారు.

'వివేక్‌పై ఐటీ దాడులు కక్ష సాధింపు చర్యే'

వర్ధన్నపేట: చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వివేక్‌పై మంగళవారం ఐటీ దాడులు చేయడం వెనుక బీజేపీ కక్ష సాధింపులో భాగమేనని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఆరోపించారు. బుధవారం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై కాంగ్రెస్ అభ్యర్థుల ఇళ్లపై ఐటీ దాడులు జరగడంపై సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సాధారణ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు ఓడిస్తారనే భయంతోనే ఐటీ అధికారులతో దాడులు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

పరామర్శ



చెన్నారావుపేట: మండలంలోని పుల్లయ్య బోడు తండా మాజీ సర్పంచ్ సుందర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భుక్య గోపాల్‌నాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ ఎంపీటీసీ బిల్లా ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు ఈర్యనాయక్, ఉప సర్పంచ్ కుసుమ సతీష్, నూకల సాంబరాజు, వెంకన్న, ధర్మ, రమేష్‌లు ఉన్నారు.

కేజీబీవీలో స్వయం పరిపాలన



చెన్నారావుపేట: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పదో తరగతి, ఇంటర్ సెకండియర్ విద్యార్థినులు ఉపాధ్యాయినీలుగా వ్యవహరించారు. డీఈఓగా లక్ష్మీ, జీసీఈఓగా ఝాన్సీ, ఎంఈఓగా ప్రవంతి, సీఓగా రశ్వితలు వ్యవహరించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలిస్తేనే సంక్షేమ పథకాలు



నల్లబెల్లి : మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



దుగ్గొండి: బీఆర్‌ఎస్‌లో చేరిన దేశాయిపల్లి గ్రామస్తులు

- ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి
- బీఆర్‌ఎస్ నర్సంపేట అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి
- బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలికిన మహిళలు

నల్లబెల్లి: బీఆర్‌ఎస్ గెలిస్తేనే పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్‌ఎస్ నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలో మూడో విడత ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. దస్తగిరిపల్లి, ముచ్చింపుల, ముచ్చింపుల తండా, ధర్మరావుపల్లి, గొల్లపల్లి, సాయిరెడ్డిపల్లి, రేలకుంట, నందిగామ, లెంకాలపల్లి, కొండాయిల్‌పల్లి, నల్లబెల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించగా మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే తనను ఓడించాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాత్రికి రాత్రే ఒక్కటయ్యారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ఎన్నికల ఇన్‌చార్జ్ మురళీధర్, నాయకులు ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్‌రావు,హరినాథ్‌సింగ్, తేజావత్ సమ్మయ్యనాయక్, శ్రీనివాస్ గుప్తా, ప్రతాప్‌సింగ్, బీఆర్‌ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు గొనే శ్రీదేవి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బోళ్ల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పెద్ది గెలుపునకు కృషి చేయాలి

నర్సంపేట : పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక.

దుగ్గొండి: మండలంలోని దేశాయిపల్లి, బిక్కాజిపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతల మధ్య వాగ్వాదం

- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు



కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కార్యకర్తల మధ్య చోటు చేసుకుంటున్న వాగ్వాదం

ఖానాపురం: మండలంలోని కొత్తూరులో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తూరులో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతున్నారు. కాల్వలను బాగు చేస్తామని నీరందక పోవడం బీఆర్‌ఎస్ నాయకులే కారణమంటూ దొంతి ప్రసంగంలో తెలిపారు. సమావేశానికి సమీపంలో ఉన్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇది తప్పని రైతులకు నీరు అందించిన ఘనత పెద్దిదే అని, కాల్వలను అడ్డదిడ్డం చేసిన ఘనత మీదేనంటూ పలు వురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు హేళన చేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు అలాగే మాట్లాడుతుండడంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. బీఆర్‌ఎస్ కార్యకర్తల వైపు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున దూసుకెళ్లడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. సమీపంలో ఉన్న ఎస్సై మాధవ్ సంఘటన వద్దకు వెళ్లి ఇరువర్గాలను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ బీఆర్‌ఎస్ వార్డుమెంబర్ రాముపై చేయి చేసుకునే ప్రయత్నంలో ఎస్సై మాధవ్ ఇరువర్గాలను తోసేశారు. దీంతో ఘర్షణ వాతావరణం మరింత పెరిగింది. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసే ప్రయత్నంలో ఇరువర్గాలను పంపించే ప్రయత్నం చేశారు. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి అక్కడ నుండి పంపించేశారు.

బాలల అక్రమ రవాణాను నిర్మూలిద్దాం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

నెక్కొండ : బాలల అక్రమ రవాణా, బాల్య వివా హాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాటుపడాలని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బూర్గుపల్లి శ్రవణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అప్పల్‌రావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎఫ్‌ఎంఎం సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వి ద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విషయంలో ఎలాంటి నిర్లక్ష్య వైఖరి తగదని హెచ్చరించారు. అక్రమ రవాణా హేయమైన చర్య అన్నారు. ఆపద పొంచి ఉన్న సందర్భాల్లో చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్-1098, పోలీస్-100 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం సంస్థ వాల్‌పోస్టర్‌ను సంస్థ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, శ్యాంసుందర్, గోపాల్‌రావు, రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడులు చేయడం దుర్మార్గం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఖానాపురం: అభివృద్ధిపై ప్రశ్నిస్తే బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులు చేయడం దుర్మార్గమని ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారా అని అన్నారు. నర్సంపేటలో మాధవరెడ్డి దౌర్జన్యం, గూండాయిజం చేస్తున్నారన్నారు. రైతాంగంపై చిత్తశుద్ధి ఏంటో తెలపాలని, కరోనా సమయంలో నీవు ఎక్కడ దాక్కున్నావని ప్రశ్నించారు. సమావేశంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, యూత్ నాయకుడు వద్దె వెంకటేష్, అశోక్, వల్లెపు శ్రీనివాస్, అశోక్, కిషన్‌రావు, బాలు, లక్ష్మణ్, రమేష్, పాల్గొన్నారు.

'ఓటు ఆయుధం లాంటిది'

హసన్‌పర్తి: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది ఓ ఆయుధమని బీవీబీ పాఠశాల కరస్పాండెంట్ బుచ్చిబాబు అన్నారు. ఈమేరకు పాఠశాలలో 'అమ్మ నాన్నలు ఇవ్వండి హామీ' అనే కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీ గల అభ్యర్థులకు ఓటు వేయాలని ఈ కరపత్రాల్లో పొందుపరిచినట్లు వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో తప్పకుండా ఓటు వేయించేలా చూడాలన్నారు. తాము ఓటు వేస్తామనే హామీ ఇస్తూ ఆ పత్రాలపై తమ తల్లిదండ్రుల సంతకాలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆ పత్రాలను పాఠశాల ఉపాధ్యాయులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగులం నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు గంగారపు యాదగిరి, సాంబయ్య, వర్దెల్లి మలహర్‌రావు, గోకారపు రాజేందర్, పిట్టల సాంబయ్య, రాజమౌళి, సీడబ్ల్యూసీ సభ్యుడు కజాంపురం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద ఫాసిస్టు పార్టీలను ఓడించండి

వరంగల్ చౌరస్తా: ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ ఫాసిస్ట్ పార్టీలను ఓడించాలని తెలంగాణ ప్రంట్ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వరంగల్ రైల్వే - ఆర్‌టీసీ బస్‌స్టేషన్ జంక్షన్‌లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ నాయకులు బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి బీఆర్‌ఎస్, బీజేపీలు అమలు కాని వాగ్దానాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తూ, ఉపా లాంటి కేసులు పెట్టి ప్రజాసంఘాల నాయకులను వేధిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోకి బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రమాదేవి, జనగాం కుమారస్వామి, రాచర్ల బాలరాజు, కాంపల్లి ప్రవీణ్, గద్దల సంజీవ, మైదం శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి



విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్

నర్సంపేట: పరిశుభ్రతను పాటిస్తూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేశ్ సూచించారు. తపాలాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం స్వచ్ఛతా భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పోస్టల్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులకు స్వచ్ఛతా భారత్ జన్ చేతన-జన్ ఆందోళన్ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఎం.అన్వేష్ ప్రథమ బహుమతి, కె.చందన ద్వితీయ బహుమతి సాధించారు. పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్, మెయిల్ ఓవర్సీర్ బి.అశోక్, విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ జావేద్, అకడమిక్ ఇన్‌చార్జ్ నజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, పాల్గొన్నారు.

మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు



పల్లారుగూడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం భవాని

సంగెం: రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోస పోవద్దని మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని డీపీఎం భవాని అన్నారు. బుధవారం మండలంలోని పల్లారుగూడలో సంఘమేశ్వర మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ రైతులు ధాన్యంను 17 శాతం ఉండేలా నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పీసీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, మేనేజర్ హరికృష్ణ, అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీఎం కిషన్, సీసీ సురేష్, పంచాయతీ కార్యదర్శి అజయ్, పాల్గొన్నారు.

మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో వినాయక రైతు ఎంఏసీఎస్ సెంటర్ నిర్వాహకురాలు సోల్తి అభినేత్ర ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజ్ఞాన్, ఏఈఓ సత్యప్రకాశ్ పాల్గొన్నారు.

తెలంగాణను కాపాడుకుందాం



కరీమాబాద్ : ప్రచారంలో మాట్లాడుతున్న అరూరి రమేష్



హసన్‌పర్తి: ర్యాలీలో పాల్గొన్న అరూరి విశాల్, నాయకులు

- బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి

కరీమాబాద్: కాంగ్రెస్, బీజేపీలు గెలిస్తే ఢిల్లీలో చేతులు కట్టుకుని నిలబడడం తప్ప చేసేదేమీ ఉండదని, ఈక్రమంలో ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకుందామని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణితో కలిసి గ్రేటర్ పరిధిలోని 43,44,45 డివిజన్లలోని కడిపికొండ, అయోధ్యపురం, రాంపేట, కుమ్మరిగూడెం, ఇందిరమ్మ కాలనీ, భట్టుపల్లి, కొత్తపల్లి, అమ్మవారిపేట, జక్కలొద్ది, నక్కలపల్లి, లక్ష్మీపురం, అల్లీపురం, పెన్షన్‌పురం, మామునూరు, తిమ్మాపురం గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షురాలు లలితాయాదవ్, కార్పొరేటర్లు నాగేశ్వర్‌రావు, అరుణ, అధికార ప్రతినిధి ఉదయ్‌కిరణ్, ప్యాక్స్ చైర్మన్ వనంరెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, శ్రీలేఖ, కృష్ణ, రమేష్, జైపాల్‌రెడ్డి, స్పందన్, పోతుగంటి రాజశేఖర్, సతీష్, వెంకన్న, నర్సయ్య, రాజు, నర్సయ్య, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

మడికొండ: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండలోని ఎస్సీ బీసీ కాలనీలో నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ నాయకులు అబ్బసాయిలు, రాజు, మహేందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పర్వతగిరి : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అరూరి రమేశ్

పర్వతగిరి: మండలంలోని చౌటపల్లికి చెందిన ముదిరాజ్ సంఘంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంపీటీసీ మట్టపల్లి లావణ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తోట రాజు ఆధ్వర్యంలో అరూరి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అరూరికి మద్దతుగా ర్యాలీ

హసన్‌పర్తి: అరూరి రమేశ్‌కు మద్దతుగా మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అరూరి విశాల్ మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధి - సంక్షేమ ఫలాలను అర్హులకు అందించడంలో రాష్ట్రంలోనే వర్ధన్నపేట నియోజకవర్గం ముందువరుసలో ఉందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఒకటవ డివిజన్‌లో నాయకులు ప్రచారం నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, దేవేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న శంకర్

కాజీపేట అర్బన్: ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ శంకర్ సూచించారు. హనుమకొండ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసముద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాల, రంగంపేట, లోయోల పబ్లిక్‌స్కూల్, రెడ్డికాలనీలోని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ స్కూళ్లను శంకర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ, స్టడీ మెటీరియల్స్, వంట సామగ్రిని పరిశీలించారు. వసతి గృహాల్లో అందజేస్తున్న వసతులపై విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ ఆకలి బతుకులే



పరకాల : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



గీసుకొండ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న చల్లా ధర్మారెడ్డి

- బీఆర్‌ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి
- పట్టణంలో ఎన్నికల ప్రచారం

పరకాల: అధికార పీఠం ఎక్కేందుకు అర్థంలేని మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే మళ్లీ ఆకలి బతుకులు వస్తాయని పరకాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. పోచమ్మతల్లి, కనకదుర్గ దేవతలకు పూజలు చేశారు. అక్కడి నుంచి బయలుదేరిన ధర్మారెడ్డికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా రాంనగర్, పాత బొడ్రాయి, బీసీ కాలనీ సెంటర్‌ల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు దమ్ముంటే వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేస్తున్న హామీలను నెరవేర్చి తెలంగాణకు రావాలని సవాల్ విసిరారు. డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్, బీజేపీ అడ్రస్‌ల గల్లంతు అవడం ఖాయమన్నారు. పరకాలలో ఒక్కసారి పోటీ చేసిన వారు మళ్లీ నియోజకవర్గంలో కనిపించడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని ఊర్లు, పేర్లు తెలియని ప్యారాషూట్ నాయకులు మళ్లీ వచ్చారని, ఇదివరకు పరకాల ప్రజలకు ఏం చేశారో వారు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం బరిలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు తగిన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హైమావతి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి



ఆత్మకూరు : ఇంటింటా ప్రచారం చేస్తున్న జ్యోతి

ఆత్మకూరు : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మూడోసారి ఆశీర్వదించి గెలిపించాలని పరకాల బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి కోరారు. మండలంలోని పెంచికలపేటలో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు పరకాల నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. పదేళ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చి గొప్పగా అభివృద్ధి చేశామని చెప్పారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంకు చెందిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి రాజ్‌కుమార్(చిన్న)తో పాటు అతడి అభిమానులు, అనుచరులు, బీజేపీ నాయకులు పలువురు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం పరకాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే సంగెం మండలంలోని గవిచర్లలోని రజక సంఘం నాయకులు చల్లా ధర్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు



నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి దే వాలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో బుధవా రం ఏడో రోజు ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అయ్యప్పస్వామికి వంగేటి అశోక్‌కుమార్-నాగమణి, నిఖిల్-నికిత కుటుంబ సభ్యులు పడిపూజ, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, శ్రీరాంఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, ఇరుకుళ్ల వీరలింగం, వజినపల్లి వెంకటేశ్వర్లు, భూపతి లక్ష్మీనారాయణ, చింతల నిరంజన్, బండి వెంకన్న, ఆకుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.